విశాలాంధ్ర గోదావరి జిల్లా

ఏలూరు, పశ్చిమగోదావరి

మత్స్య సంపద యోజన పథకంపై అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

విశాలాంధ్ర - భీమవరం : ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ప్రయోజనాలపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి .ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టర్ ఛాంబరులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పి.ఎం.ఎం.ఎస్.వై పథకం అమలుపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిఎంఎంఎస్‌వై పథకం ప్రయోజ నాలపై మత్స్యకార గ్రామాలతో పాటు, మత్స్య సంపద అమ్మకం దారుల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. డిఆర్‌డిఏ అధికారులు మత్స్యకార గ్రామాలైన తూర్పు తాళ్ల, పెద్ద మైనవానిలంక, చిన్నమైనవానిలంక, పల్లెపాలెం, గొల్లవానితిప్ప తదితర గ్రామాల్లోని మత్స్యకార కుటుంబాలతో సమావేశం ఏర్పాటు చేసి అవసరమైన వారికి లోన్లు మంజూరులో తోడ్పడాలని సూచించారు. జిల్లాలో 90 కిలోమీటర్ల పరిధిలో కోస్టల్ తీర ప్రాంతం ఉందని, పిఎంఎంఎస్ వై పథకాలకు కేవలం 130 దరఖాస్తులే అందడంపై ఆశ్చర్యాన్ని వ్యక్త పరిచారు. ఈ పథకంపై విస్తృత ప్రచారం కొరవడిందన్నారు. ఎక్కువ మొత్తంలో లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవడానికి ముందుకు వచ్చేలా ప్రోత్సహించాలన్నారు. ఈ పథకం కింద రుణాలు పొందిన ఎస్.సి, ఎస్ టి, మహిళలకు 60 శాతం సబ్సిడీ, ఇతర వర్గాలకు 40 శాతం సబ్సిడీని అందజేయడం జరుగుతుందన్నారు. స్థానిక మత్స్య వినియోగం పెంచడంతో పాటు, డొమెస్టిక్ తలసరి చేపల వినియోగా నికి కృషి చేయాలన్నారు.

ఈ సమావేశంలో మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ కె.ఎస్.వి నాగలింగాచార్యులు, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి పి.నాగార్జున రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, లీడ్ బ్యాంకు మేనేజర్ ఎస్ వి వి రమణ, డిఆర్‌డిఎ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, జిల్లా ఫిషర్‌మెన్ కోపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ ఎ.చల్లారావు, ఉండి కెవికె సైంటిస్ట్ ఎ.శ్రీనివాస రావు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ఆధార్ నమోదు ప్రక్రియపై అవగాహన

జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర - ఏలూరు : జిల్లాలోని 17 సంవత్సరాల లోపు పిల్లలందరికి గుర్తింపుకోసం ఆధార్ కేంద్రాల్లో నమోదు ప్రక్రియను చేయించాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారు లను ఆదేశించారు. జిల్లాస్థాయి ఆధార్ మోనటరింగ్ కమిటీ సమావేశం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ కమిటీకి అధ్యక్షులుగా ఉన్న జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలోని బాలలందరికి, పౌరులకు గుర్తింపుకోసం ఆయా శాఖల ద్వారా పనిచేసే ఆధార్ కేంద్రాలు సమర్ధవంతంగా పనిచేయించాలని కలెక్టర్ సూచించారు. సచివాలయ శాఖ, విద్యాశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, పోస్టల్ విభాగం, బ్యాంకుల్లో ఉన్న ఆధార్ కేంద్రాల్లో ఆధార్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు తమ వివరాలు నవీకరించుకోవాలని తెలిపారు. వీరే కాక 5 సంవత్సరాల నుంచి 7 సంవత్సరాలు, 15 సంవత్సరాల నుంచి 17 సంవత్సరాలు పిల్లల వివరాలు నమోదు ఉచితంగా చేసుకోవచ్చని తెలిపారు. ఆధార్ కేంద్రాల వద్ద పెద్దలకు నిర్వహించిన రుసుము కంటే ఎక్కువ రుసుము వసూలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అందుకోసం ప్రతి ఆధార్ కేంద్రం వద్ద ధరల పట్టిక ప్రదర్శించాలని సూచించారు. ఈనెల 25వ తేదీ వరకు సచివాలయాల పరిధిలో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. అనంతరం ఆధార్ నమోదు గోడ పత్రికను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు, సచివాలయశాఖ జిల్లా నోడల్ అధికారి జి. రమణ, డిఇఓ ఆర్.ఎస్. గంగాభవానీ, తదితరులు పాల్గొన్నారు.

2,210 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండల పరిధిలోని మూడు సొసైటీల్లో 24 రైతు భరోసా కేంద్రాల ద్వారా బుధవారం 384 మంది రైతుల నుండి 2210 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని ఉంగుటూరు తహసీల్దార్ రమణారావు తెలిపారు. ఇప్పటి వరకు 2674 రైతుల నుండి 16926 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగిందన్నారు. మండలంలో 6,40,000 గోనె సంచులను రైతులకు ఇచ్చామన్నారు. సంచుల కొరత లేదని, ఇప్పటి వరకు రోజుకు 100 నుండి 120 వరకు రవాణా వాహనములను ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు.

ధాన్యం తేమశాతం సడలింపు చేయాలి

విశాలాంధ్ర - ముదినేపల్లి : ధాన్యం తేమశాతం సడలించి కొనుగోలుకు సహక రించాలని జిల్లా కలెక్టర్‌కు విన్నవించినట్లు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని చిగురుకోట ఆర్బీకేలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన ఎమ్మెల్యే డిఎన్ఆర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఆర్బీకేను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ అరుణ్ బాబు తేమ శాతం సడలింపుపై రైతులకు సూచనలు ఇచ్చినట్లు వివరించారు.రైతులు ఆందోళన చెందవద్దని రైతుల వద్ద ప్రతి గింజ కొని రైతు సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఏవో బి వేణుమాధవ్ మాట్లాడుతూ 17 తేమశాతం ఉండాలని కనీస మద్దతు ధర సాధారణ రకం 75 కేజీలకు రూ. 1530లు , గ్రేడ్ రకం 75 కిలోల రూ1540 కొనుగోలు చేస్తామని గోనె సంచులు సొసైటీలో రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఈడే వెంకటేశ్వరమ్మ, తహసీల్దారు శ్రీనివాస్, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు కరేటి గోవిందరాజులు, ఎంపీటీసీ, రైతులు పాల్గొన్నారు.

శ్రీ నిధి పాలసీపై అవగాహన

విశాలాంధ్ర - ఆగిరిపల్లి : మండలంలోని వైఎస్సార్ క్రాంతిపథం కార్యాలయంలో వీవోఏలకు స్త్రీ నిధి ఋణాలు, కొత్తగా వచ్చిన స్త్రీ నిధి పాలసీపై అవగాహన ఏర్పాటు చేశారు. ఆగిరిపల్లి మండలంలో స్త్రీ నిధి ఋణాల రికవరీ 100శాతం ఉండ దంతో సిబ్బందిని ఏలూరు జిల్లా స్త్రీ నిధిఏజీఎం అభినందించారు. అర్హత ఉన్న ప్రతి ఎస్ హెచ్ జి ఒక లక్ష రూపాయల వరకు ఋణం పొందవచ్చును. ఈస్త్రీ నిధి ఋణాలు 11శాతం వడ్డీతో అందించనున్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా స్త్రీ నిధి ఏజిఎం శశి కుమార్, ఏటీఎం బొలగాని రామకృష్ణ, మేనేజర్ గోపీనాథ్, సీసీ సిహెచ్ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

పెనుమత్స రామరాజు సతీమణి హఠాన్మరణం

విశాలాంధ్ర- పోడూరు : పోడూరు సమితి మాజీ అధ్యక్షులు రామరాజు సతీమణి హఠాన్మరణం చెందారు. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ హుటాహుటిన పాలకొల్లు మండలంలోని వెంకటాపురం బయలుదేరి వెళ్లారు. భౌతికకాయనికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను స్వయంగా పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్సీ అంగరతో పాటు పలువురు టిడిపి ముఖ్య నేతలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని బుధవారం సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి ప్రారంభించారు. విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల ప్రయోగాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థు లతో ఆమె మాట్లాడుతూ సైన్స్ ఎగ్జిబిషన్ ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థుల మేధో శక్తి పెరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయదారులపై కఠిన చర్యలు

విశాలాంధ్ర - నూజివీడు టౌన్ : గంజాయి విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని నూజివీడు డీఎస్పీ అశోక్ కుమార్ గౌడ్ అన్నారు. పట్టణంలో గంజాయి అక్రమంగా విక్రయిస్తున్న జగన్నాథం అలియాస్ పండు అనే వ్యక్తిని పట్టణ పోలీసులు అరెస్టు చేసి బుధవారం విలేకరుల ఎదుట ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా డీఎస్పి మాట్లాడుతూ గంజాయి వినియోగాన్ని అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. విక్రయించేవారు ఎంతటి వారైనా కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి అమ్ముతూ పట్టుబడిన జగన్నాథం పై గతంలో అనేక కేసులున్నాయన్నారు. సమావేశంలో పట్టణ సీఐ ఎంవిఎస్ఎన్ మూర్తి , ఎస్ఐ వెంకటేష్ సిబ్బంది పాల్గొన్నారు.

సజావుగా ధాన్యం కొనుగోలు

రైతులు ఆందోళన చెందవద్దు : కలెక్టర్

విశాలాంధ్ర - పాలకోడేరు : జిల్లాలో ధాన్యం కొనుగోలు సజావుగా సాగుతున్నదని, రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. బుధవారం పాలకోడేరు మండలం కోరుకొల్లు గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని , ధాన్యం కల్లాలను పరిశీలించి రైతులతో జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజుల్లోనే నగదు జమ చేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు. రైతులు ధాన్యం మిల్లులకు తరలించే సందర్భంలో ఆసరాగా వలంటీర్లను కూడా ఏర్పాటు చేశామని, ప్రతి ఆర్‌బికేలో ఒక సీనియర్ వీఆర్వో, అర్ఐ లను కస్టోడియన్లుగా నియమించామన్నారు. రైతులు ఎవ్వరూ ఇబ్బందులు పడనవసరం లేదని పండించిన పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ముందుగా నమోదు చేసుకుని ఇచ్చిన సమయానికి ధాన్యం తరలించి ,గిట్టుబాటు ధరను పొందాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్చి డి ఆర్ వో దాసి రాజు, అటవీ శాఖ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టరు యం. యోగేంద్ర కుమార్ బాబు, తహశీల్దారు షేక్ హుస్సేన్,యం పి డి వో యస్ యం. గంగాధరరావు, ఏవో నారాయణరావు, ఆర్‌బికె సిబ్బంది, గ్రామ నాయకులు, తది తరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర -ఏలూరు : జిల్లా లోని యువత ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఓటర్ల జాబితా పరిశీల కులు ఎం.వి. శేషగిరిబాబుకు తెలిపారు. జిల్లాలో ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని పరిశీలించేందుకు బుధవారం ఏలూరుకు విచ్చేసిన రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా శాఖ కమిషనర్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం రాష్ట్ర పరిశీలకులు మిరియాల వెంకట శేషగిరిబాబుకు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పుష్పగుచ్ఛం తో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలో ఓటర్ల జాబితా సవరణ జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తో శేషగిరిరావు చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలోని ఇంజనీరింగ్ కళాశాలల్లో 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటర్లుగా నమోదు అయ్యేలా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఓటర్ల నమోదు, జాబితాపై అభ్యంతరాల స్వీకరణ, ఓటర్ల జాబితా సవరణ పై ప్రజలకు విస్తృతమైన అవగాహన జిల్లాలోని ప్రతీ గ్రామంలోనూ టాం టాం , మైకుల ద్వారా ప్రచారం చేస్తున్నామన్నారు. జిల్లాలో ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాలపై పరిశీలకులు ఎం.వి. శేషగిరిబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా రెవిన్యూ అధికారి ఏవీ సత్యనారాయణ మూర్తి, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్ర, ఏలూరు ఆర్డీఓ కె.పెంచెల్ కిషోర్, ప్రభృతులు పాల్గొన్నారు.

వర్షంతో తడిసిన ధాన్యం

రైతులు ఆందోళన చెందవద్దు

విశాలాంధ్ర - లింగపాలెం : లింగపాలెం మండలంలో బుధవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి ఆరబెట్టు కుంటున్న ధాన్యం తడవడంతో రైతులు ఆందోళన చెందారు. రెండు రోజులుగా వాతావర ణంలో మార్పులు ఉండటంతో వరి కోతలు ఆపివేశారు. అంతకుముందు కోసిన ధాన్యాన్ని కళ్ళాల్లో ఆరబెడుతుండగా వర్షం వచ్చింది. ఊహించని వర్షంతో ధాన్యం తడవడంతో రైతులు వీటిని ఆరబెట్టుకునే పనుల్లో నిమగ్నమయ్యారు. మండలంలో దాదాపు వెయ్యి ఎకరాలలో కోసిన ధాన్యం ఆరుబయట ఉంది. తేమశాతం తగినంత లేకపోవటం వలన వీటిని కొనుగోలు చేయడంలేదు. ఇప్పటికే వీటిని కోసి దాదాపు పది రోజులు కావస్తుందని రైతులు తెలిపారు. తడిసిన ధాన్యం ఆరేందుకు కొన్ని రోజులు సమయం పడుతుంది. తహశీల్దార్ రామకృష్ణ, మండల వ్యవసాయశాఖాధికారి కోటగిరి మురళీకృష్ణ మండలంలో పర్యటించి ధాన్యాన్ని పరిశీలించారు. తేమశాతం తక్కువగా ఉండటం వలన కొనుగోలు చేయటానికి వీలుపడటంలేదని వీరు తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని, ధాన్యాన్ని అంతటినీ కొనుగోలు చేస్తామని, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

నిధులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - ముదినేపల్లి : గ్రామాల అభివృద్ధికి ఇచ్చిన నిధులు సద్విని యోగం చేసుకోవాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ సూచిం చారు. మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో పలు గ్రామాల్లో కచ్చా డ్రైయిన్‌లు, మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావుకు విన్నవిస్తుండగా అయన వెంటనే ఆ గ్రామానికి రూ.5లక్షలు పైబడి ఇస్తుండగా వాటిని సద్వినియోగం చేసుకోవడం లేదని ఈ క్రమంలో మరో సమస్యకు నిధులు ఇవ్వడం జరగదన్నారు. ఎవో బి.వేణుమాధవ్ మాటా్లడుతూ మండలంలో ఇప్పటికే 5.74 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు తెలిపారు. ఇరిగేషన్ ఏఈ మాట్లాడుతూ ఈ ఏడాది రబీ ఇవ్వబడదని తెలిపారు. ఎంఈవో రాంబాబు మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో నాడు నేడు పనులు, మధ్యాహ్న భోజన పథకం అమలు, పాఠశాల అభివృద్ధి కమిటీతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు సూచనలు చేయాలన్నారు. తహసీల్దార్ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో చాలా గ్రామాల్లో పట్టాదారు పాస్ పుస్తకాలు తీసుకోలేదని డ్రోన్ సర్వే జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ ఈడే వెంకటేశ్వరమ్మ, ఎంపీడీవో బి. మల్లేశ్వరి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, రాచూరి రాధ, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

26న ధర్నా జయప్రదం చేయండి

విశాలాంధ్ర -భీమవరం: నవంబర్ 26వ తేదీ నుంచి మరో చారిత్రక పోరాటానికి యావత్ రైతాంగం సమాయత్తం కావాలని ఎఐకెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు లంక కృష్ణమూర్తి పిలుపు నిచ్చారు. బుధవారం ఆయన భీమవరంలో మీడియాతో మాట్లాడుతూ నవంబర్ 26వ తేదీ రైతాంగ చరిత్రలో ప్రాముఖ్యమున్న రోజని నల్ల సాగు చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టిన రోజని గుర్తుచేశారు. నల్ల సాగు చట్టాలను మోడీ ప్రభుత్వం ఉపసంహరించుకున్న సందర్భంగా రైతు సంఘాలకు ఇచ్చిన హామీలు ఇంకా పెండింగులో నే ఉన్నాయని వాటి అమలు కోరుతూ ఈ నెల 26న విజయవాడలో చేపట్టే ధర్నా అనంతరం గవర్నర్‌కు వినతి పత్రాన్ని అందచేసే కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున రైతులు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అపరిష్కృత సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి

విశాలాంధ్ర -భీమవరం: అపరిష్కృత సమస్యల పరిష్కారానికి, మెరుగైన వేతనాలు, పని గంటలు తదితర డిమాండ్ల సాధన కోసం మెడికల్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులు అలుపెరుగని పోరాటాలు సాగించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు పిలుపునిచ్చారు. మెడికల్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు పెంచుతూ ఇచ్చిన జి.ఓ.లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వాసుపత్రి వద్ద కార్మికులు దర్నా నిర్వహించి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.వీరాస్వామికి వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా చెల్లబోయిన మాట్లాడుతూ మెడికల్ కాంట్రాక్టు కార్మికుల కొరకు ఏఐటీయూసీ తరపున ఎన్నో పోరాటాలు చేసి సాధించామన్నారు. పీఆర్సీ, పిఎఫ్, ఇఎస్ఐ, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగాల క్రమబద్ధీకరణ తదితర అంశాలపై పోరు సల్పాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కె.సత్యవతి, కె.శ్రీలక్ష్మి, కె.లక్ష్మణ్, జె.గీత, బి.వెంకటలక్ష్మి భవాని, మంగమ్మ, సుధారాణి, పి.సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

రూ 7.50 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం

- ఎంఎల్ఎ ప్రతాప్ అప్పారావు

విశాలాంధ్ర - చాట్రాయి : ముఖ్యమంత్రి జగన్ ప్రజా రంజక పాలన కొనసాగిస్తున్నారని నూజివీడు శాసనసభ్యులు ప్రతాప్ అప్పారావు కొనియాడారు. బుధవారం మండలంలోని బూరుగూడెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి హాజరయ్యారు. ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జగన్మోహన్ రెడ్డిని మరిచిపోవద్దు అన్నారు. ఎపి.కోపరేటివ్ యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పాలన కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ విశ్వనాథరావు, ఎంపీడీవో మురళీమోహన్ ,ఎంపీపీ లంకా నిర్మల తదితరులు పాల్గొన్నారు.

నరసన్నపేటలో భూహక్కు పథకం ప్రారంభం

విశాలాంధ్ర - భీమవరం : శాశ్వత భూ హక్కు - భూ రక్షా పథకంలో భాగంగా భూ యజమానులకు భూహక్కు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో బుధవారం ప్రారంభించారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఈ కార్యక్రమాన్ని వర్చువల్‌గా తిలకించారు. ముఖ్యమంత్రి బహిరంగ సభలో మాట్లాడుతూ వివాదరహితమైన ప్రజలకు భూ హక్కును కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా భూ రీసర్వే పనులను చేపట్టామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 17,584 రెవెన్యూ గ్రామాల్లో భూ రీ సర్వే పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోగా, ఇప్పటికే పూర్తి స్థాయిలో రీ సర్వే పూర్తి చేసుకున్న 2 వేల గ్రామాల్లోని 7,92,238 మంది భూ యజమానులకు నేటి నుండి భూ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని శ్రీకాకుళం నరసన్నపేటలో ప్రారంభించామన్నారు. జిల్లాలోని 19 మండలాల పరిధిలో 293 రెవెన్యూ గ్రామాలలో భూ రీసర్వేపనులు చేపట్టాల్సి ఉండగా, ఇప్పటివరకు 16 మండలాల్లో సర్వే పనులు చేపట్టి 16 గ్రామాల్లో నూరు శాతం పనులను పూర్తి చేసినట్టు వివరించారు. మిగతా గ్రామాలలో పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయన్నారు. వర్చువల్ కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారి కె.జాషువా పాల్గొన్నారు.

వన సమారాధనలో కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర - కామవరపుకోట : ప్రతి సంవత్సరం కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలు ఉత్సాహంగా , ఉల్లాసంగా జరుపుకుంటారని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. బుధవారం డివిజన్ అటవీశాఖ అధికారి సామాజిక వన విభాగం ఏలూరువారి ఆధ్వర్యంలో తడికలపూడి సెంట్రల్ నర్సరీలో జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులతో కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్తీక వన సమారాధన ద్వారా అందరూ ఒకచోటికి చేరి ఆనందంతో సహపంక్తి భోజనం చేసి ఉల్లాసంగా గడపడానికి అవకాశం ఉంటుందని అన్నారు. పనుల వత్తిడితో జీవిస్తున్న వారికి వన సమారాధనలో అందరూ కలిసే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో కార్యక్రమాలు నిర్వహించడం వల్ల మంచి స్నేహ సంబంధాలు ఏర్పడతాయన్నారు. జిల్లా కలెక్టర్ గా విధులలో చేరినప్పటి నుండి జిల్లా అభివృద్ధికి అధికారులందరూ సమన్వయంతో పనిచేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ వన సమారాధన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు, డిఎఫ్ఓ ఎం. హిమ శైలజ, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్ర, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ అపూర్వ భరత్, డిఆర్వో ఏవీఎస్ఎస్ మూర్తి, జెడ్పి సిఇఓ రవికుమార్, ఏలూరు, జంగారెడ్డిగూడెం ఆర్డిఓలు కె. పెంచల కిషోర్, ఝాన్సీరాణి, ఎస్ సిడి జిల్లా ప్రోగ్రాం ఆఫీసరు సిహెచ్ మానస, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర - గణపవరం : కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరూ సహకరించాలని గణపవరం మండలం పిప్పర పిహెచ్ సి వైద్యాధికారులు డాక్టర్ కె. ప్రియాంక, శ్రీదివ్యలు కోరారు. గణపవరం మండలం డి. కె.వల్లి గ్రామంలో కుష్టువ్యాధి పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా కుష్టు వ్యాధి ఇంటింటి సర్వే నిర్వహించారు. లెప్రసి నోడల్ పర్సన్ నామాల రాజు ఆధ్వర్యంలో సర్వే , జిల్లా పరిషత్ హై స్కూల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నామాల రాజు మాట్లాడుతూ కుష్టు వ్యాధి మైక్రో లెప్రే అనే బ్యాక్టీరియా వైరస్ వలన వస్తుందని ,ఎవరికైనా శరీరం పై రాగి రంగు మచ్చలు,నొప్పి లేని మచ్చలు వుంటే ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం డి హెచ్ హరి హర నాథ్ ,ఉపాధ్యాయులు రామాంజనేయులు,శ్రీవాస్ రెడ్డి,వెంకటేశ్వర రావు,ఆదినారాయణ, ఏఎన్ఎం శిరీష,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

విశాలాంధ్ర - కలిదిండి : అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందించ డమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని మూల ఉప్పరగూడెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జగనన్న పట్ల ప్రజలలో ఆదరణ పెరుగుతోందని అన్నారు. గడప గడప కార్యక్రమంలో ప్రజలను నేరుగా కలుసుకొని వారికి అందించిన సంక్షేమ పథకాలను ఆరా తీసే క్రమంలో ప్రజల నుంచి వచ్చే స్పందన బాగున్నదని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు సమన్వయంతో ముందుకు వెళ్లాలని వెళ్లి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బొర్రా సత్యవతి ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, వైస్ ఎంపీపీలు కనకదుర్గా రాణి, నాగలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ బనాల బ్రహ్మాజీ, వైస్ చైర్మన్ పాము రవికుమార్, సర్పంచి మహాదేవ విజయబాబు, పిఏసిఎస్ చైర్మన్ నామాని అన్నవరం, ఎంపీటీసీ రావడి బాలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాన్ని అమలు చేసింది తెదేపా

విశాలాంధ్ర- నూజివీడు : ఉద్యోగుల సంక్షేమాన్ని అమలుపరిచింది టీడీపీ ప్రభుత్వమేనని జగన్ రెడ్డి వచ్చాక ఉద్యోగులకు అందించాల్సిన బెనిఫిట్స్‌కు మంగళం పాడారని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం ఇన్‌చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడు పట్టణంలోని 7వ వార్డు న్యూ ఎంప్లాయిస్ కాలనీలో మన ఇంటికి మన ముద్దరబోయిన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా పూర్తిస్థాయిలో అందివ్వలేని అసమర్ధ ప్రభుత్వం రాష్ట్రంలో రాజ్యమేలడం శోచనీయమన్నారు. రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారుతున్న పరిస్థితుల్లో తిరిగి టిడిపిని గెలిపిస్తేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్ ,నూజివీడు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మలిశెట్టి జగదీష్, ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకత పెంపునకు సైన్స్ ప్రదర్శనలు

విశాలాంధ్ర-టి.నరసాపురం : విద్యార్థుల్లో దాగి వున్న సృజనాత్మకతను పెంపొందించుకోవడానికి సైన్స్ ప్రదర్శన దోహదపడుతుందని మక్కినవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. ప్రసాద్ తెలిపారు. స్థానిక పాఠశాలలో బుధవారం పాఠశాల స్థాయి సైన్స్ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకోవాలని తెలిపారు. పాఠశాల స్థాయిలో ఎంపికైన నమూనాలు డిశంబర్ 12,13 తేదీలలో మండల స్థాయిలో ప్రదర్శించ బడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు ఎల్. శరత్ బాబు, బి. వాసు, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

పెంటపాడులో విద్యార్థికి డెంగీ

విశాలాంధ్ర- పెంటపాడు : పెంటపాడు గ్రామం లో ఆరవ తరగతి చదువుతున్న కర్రి సునేత్రికి డెంగీ రావడంతో తాడేపల్లిగూడెం ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొంది మెరుగైన వైద్యం కోసం ఏలూరు జిల్లా కేంద్ర ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. పెంటపాడు గ్రామంలో పారిశుధ్యం క్షీణించింది. జనాభా ఎక్కువ, పారిశుద్ధ కార్మికులు జనాభాకు సరిపడగా తగినంతగా లేకపోవడం వల్ల, గ్రామంలో చెత్త పేరుకుపోయి డ్రైనేజీ తీసే నాథుడే లేక , దోమలు విపరీతంగా వ్యాపిస్తున్నాయని పలువురు వాపోతున్నారు. పారిశుధ్యం మెరుగుపరిచి, ఫిల్టర్ వాటర్ సప్లై చేసి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

సారా తయారీ కేంద్రాలపై దాడులు

విశాలాంధ్ర - లింగపాలెం : వేములపల్లిలో ఎస్ఇబి ఆధ్వర్యంలో నాటుసారా తయారు చేస్తున్న వారిపై దాడులు చేశారు. ఈ దాడుల్లో 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. 200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. సారా తయారీకి ఉపయోగించే గ్యాస్ స్టౌవ్, సిలిండర్, మోటరు సైకిల్, తదితర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అదనపు ఎస్పీ కె.చక్రవర్తి ఆదేశాలతో ఈ దాడులు జరిగాయి. ఎస్ఐ ప్రసాద్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి. మండలంలో ఇటువంటి దాడులను వ్యూహాత్మకంగా చేస్తామని వీరు హెచ్చరించారు.

ఆసుపత్రి అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తానని కొయ్యలగూడెం ఎంపిపి గంజిమల రామారావు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బుధవారం రామారావు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో ఆర్థిక వనరులు సమీకరించి రోగులకు అన్ని రకాల వైద్య సేవలు అందించేలా ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ద్వారా ఆసుపత్రి లో వైద్య సేవలు నిర్వహించడానికి కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధి కమిటీ సభ్యులుగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కృష్ణ ప్రసాద్, తహసీల్దార్ పి. నాగమణి, పరింపూడి గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయకుమారి, దిప్పకాయలపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ సున్నం శాంత కుమారి ప్రమాణ స్వీకారం చేయించారు.

తెడ్లం, రాజుపోతేపల్లిలో బాదుడే బాదుడు

విశాలాంధ్ర-టి.నరసాపురం: రాష్ట్రంలో పెరిగిన ధరలకు నిరసనగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నాయుడు రామకృష్ణారావు గౌడ్ ఆధ్వర్యంలో తెడ్లం, రాజు పోతే పల్లి గ్రామాల్లో బుధవారం బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలపై భారం మోపుతూ ప్రజల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలంటే మళ్ళీ చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు జయవరపు శ్రీరామ్మూర్తి, శీలం వెంకటేశ్వరరావు, ఆచంట సూర్యనారాయణ, ఆచంట అనిల్ కుమార్ ,కొల్లి మురళి, కొండపల్లి రవి,బండి శ్రీను, బొంతు సత్యనారాయణ, పెద్దిన సత్యనారాయణ , కృపాకర్ రెడ్డి శౌరి,తదితరులు పాల్గొన్నారు.

హాస్టళ్లలో వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేయాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : సంక్షేమ హాస్టల్లో వసతుల మెరుగుదలకు ముఖ్యమంత్రి జగన్ కృషి చేయాలని టీఎన్ఎస్ఎఫ్ ఏలూరు పార్లమెంట్ అధ్యక్షులు పెనుబోయిన మహేష్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో పరింపుడి గ్రామంలో ఉన్న బాలికల సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని బుధవారం టిఎన్ఎస్ఎఫ్ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ వసతి గృహంలో మంచినీరు లేక చేతులు కడుక్కోవడానికి వాడే నీరుని మంచినీరుగా త్రాగాల్సి వస్తుందని, వసతి గృహంలో ఫ్యానులు లేక దోమలు ఎక్కువై అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. బాత్రూంల వద్ద పారిశుద్ధ్యం సరిగా లేకపోవడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతుందన్నారు. సతి గృహంలో ఉన్న గదులలో కిటికీలకు డోర్లు లేక రాత్రికాల సమయంలో విపరీతమైన చలితో పాటు దోమలు కూడా విజృంభిస్తున్నాయని, దోమతెరలు కూడా లేవని తెలిపారు. విద్యార్థులు ఆడుకోవడానికి ఆటవసువులు ఇవ్వాలని, విద్యార్థులు భోజనం చేయడానికి షెడ్డు నిర్మించాలని కోరారు. వసతి గృహం ఎదురుగా పంచాయతీ డ్రైనేజీ సరిగా లేక వసతి గృహాలు సమస్యలు పుట్టలో దర్శనమిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి పారేపల్లి నరేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మట్టే మణి, జిల్లా అధికార ప్రతినిధి పారేపల్లి పవన్ కుమార్, అధ్యక్షులు టి. రాకేష్, చైతన్య, పవన్, జగత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక మాస ముగింపు ఉత్సవాలు

విశాలాంధ్ర -కైకలూరు : ధర్మాదాయ శాఖ ఏలూరు జిల్లా కైకలూరు మండలం కైకలూరు గ్రామంలో వేం చేసియున్న శ్రీ శ్యామలాంబ అమ్మవారి ఆలయ క్షేత్రంలోని శ్రీరామలింగేశ్వర, శ్రీ రామేశ్వర, శ్రీ కనక లింగేశ్వర స్వామి వార్ల కార్తీక మాస మహోత్స వములు బుధవారంతో ముగిశాయి. స్వామివార్లకు యాగ్నిక బ్రహ్మ శ్రీ లంక ఫణి శర్మ మహాన్యాసం ఏకాదశి రుద్రాభిషేకం రుద్రహోమం తదనంతరం ఉప్పులూరి రాజశేఖర్ దంపతులతో పూర్ణాహుతి కార్యక్రమంతో ముగింపు పలికారు. స్థానిక శ్రీమన్నారాయణ గోష్ఠి హేమలత బృందం చే మాస శివరాత్రి సందర్భంగా జ్యోతిర్లింగార్చన జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీమన్నారాయణ గోష్ఠి సభ్యులు భక్తులు పాల్గొన్నారు. కార్తీక మాసం నెల రోజులు ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు గుర్రం రాంబాబు , బూరుబోయిన మోహన్ రావు సలహాలు, సూచనలు పై ఆలయ కార్య నిర్వహణ అధికారి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినట్టు కార్యనిర్వహణ అధికారి వీఎన్ కే శేఖర్ తెలియజేశారు.

లక్ష పత్రి పూజ

విశాలాంధ్ర - యలమంచిలి : ఇలపకుర్రు శివాలయంలో బుధవారం జరిగిన లక్ష పత్రి పూజ, కుంకుమ పూజ, ప్రత్యేక పూజ కార్యక్రమాలలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్, పాలకొల్లు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కుమార దత్తాత్రేయ వర్మ, పోడూరు జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, పట్టణ అధ్యక్షులు చందక సత్తిబాబు, పోడూరు మండల కన్వీనర్ గణపతి రాజు, డీటీడీసీ బాబు పాల్గొన్నారు.

శేషగిరిరావు పై దాడిచేసిన వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా, తుని పట్టణంలో ఈనెల 17వ తేదీ గురువారం పోల్నాటి శేషగిరిరావు పై గుర్తుతెలియని, భవాని మాలలో ఉన్న వ్యక్తి కత్తితో దాడి చేసి గాయాలు కలగజేసిన కేసులో నిందితుడు అగ్రహారపు చంద్రశేఖర్, (28)ను పోలీసులు అరెస్టు చేశారు. శాస్త్రీయ పద్ధతులతో పాటు సాంకేతికతను కూడా ఉపయోగించుకుని త్వరితగతిన ఈ కేసులో పురోగతి సాధించారు. సిసి ఫుటేజ్‌లో వచ్చిన ఆధారాల ప్రకారం నిందితుడిని గుర్తించారు. విశాఖపట్నం ఆరిలోవ, పెద్ద గదులు ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి గురువుగా చలామణి అవుతూ ఉంటాడు. ముద్దాయి చంద్రశేఖర్ సదరు గురువు వద్ద శిష్యరికం చేస్తూ మిగతా శిష్యులతో కలిసి ఇతర ప్రాంతాలకు కూడా వెళ్లి పూజలు చేస్తూ ఉంటారు. అలా పూజలు ద్వారా పరిచయమైన అనకాపల్లి జిల్లా నామవరం వాస్తవ్యుడు ప్రస్తుతం పాయకరావుపేటలో ఉంటున్న ఒక రిటైర్డ్ ఉద్యోగి ఖాళీగా ఉంటున్న ఇంట్లో ఉంటూ అప్పుడప్పుడు వచ్చి తుని పాయకరావుపేట నామవరం పరిసర ప్రాంతాల్లో పూజలు చేసి వెళ్తుండేవారు. ముద్దాయి చంద్రశేఖర్‌తో గురువు తుని పట్టణానికి చెందిన పోల్నాటి శేషగిరిరావు అనే వ్యక్తి పై దాడి చెయ్యాలి అని చెప్పి అతనికి డబ్బులు ఇస్తానని చెప్పాడు. గురువుని గట్టిగా నమ్మే చంద్ర శేఖర్ దానికి ఒప్పుకున్నాడు. మిగతా స్నేహితులను కూడా తనతో కలుపు కొన్నాడు. వారి బృందం పోలనాటి శేషగిరి కదలికలు గమనించుకొని వెళ్లారు. తుని సమితి ఆఫీస్ వీధిలో ఉన్న పోలనాటి శేషగిరిరావు ఇంటి లోపల ఆవరణలోనికి వెళ్లి బిక్ష అడిగి, బియ్యం వేస్తుండగా కత్తితో దాడి చేసి చంద్రశేఖర్ పారిపోయాడు. అక్కడే పడిపోయిన కత్తిని పోలనాటి శేషగిరిరావు తీసుకుని వెంటపడి వీధి చివరి వరకు వెళ్లి ముద్దాయి చంద్రశేఖర్ మోటార్ సైకిల్ పై పారిపోతుండగా అదే కత్తితో దాడి చేయగా ముద్దాయికి కూడా వీపుపై రక్తపు గాయం అయ్యింది. పోలీసు వారు తనకోసం పోలీసు బృందాలతో వెతుకున్న విషయం తెలుసుకుని బుధవారం చంద్రశేఖర్ తనకు వేరే దారి లేక తుని టౌన్ పోలీస్ స్టేషన్కు వచ్చి ఈ కేసులో దర్యాప్తు అధికారి ఎస్ మురళీమోహన్ ఎదుట లొంగిపోయాడు.

సచివాలయ వ్యవస్థతో మెరుగైన సేవలు

విశాలాంధ్ర - కాకినాడ : నవరత్న పథకాల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందించడంలో సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు కీలకమని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. స్థానిక డి కన్వెన్షన్‌లో బుధవారం కాకినాడలోని సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లతో ఎమ్మెల్యే సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతీ ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభిమతమన్నారు. సీఎం ఆదేశాలకు అనుగుణంగా సచివాలయ వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. ప్రభుత్వ పథకాలతోపాటు కొత్త పింఛన్లకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక, గృహనిర్మాణం, ఇతర అంశాలపై మరింత బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని ఎమ్మెల్యే కోరారు. నవరత్నాలు, పేదలందరికీ ఇళ్లు పథకంలో కాకినాడ నియోజకవర్గ ప్రజల కోసం స్థల కేటాయింపు, మౌళిక సదుపాయాల కోసం రూ.800 కోట్లు వరకు ఖర్చు చేశామన్నారు. గడచిన మూడేళ్ళలో వివిధ ప్రభుత్వ పథకాలు ద్వారా రూ. 630 కోట్లు ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమాన్ని అమలు చేస్తున్నందున సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు కూడా మరింత సమర్థవంతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ మాట్లాడుతూ కాకినాడ కార్పొరేషన్ పరిధిలో దాదాపు 800 మందికి పైగా సచివాలయ ఉద్యోగులు, సుమారు 1900 మంది వాలంటీర్లు ఉన్నారని, వీరంతా ప్రజలకు చేరువగా పథకాల అమలులో క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. అమ్మ ఒడి, చేదోడు, వాహన మిత్ర వంటి దాదాపు 17 సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని, ఆయా పథకాలను అర్హులకు అందేలా ఉద్యోగులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు మాట్లాడుతూ పథకాల అమలులో ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే ఆయా డివిజన్లకు కేటాయించిన నోడల్ ఆఫీసర్లు, ప్రత్యేక అధికారుల ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం ఏసుబాబు, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, తహసీల్దార్ వైహెచ్ఎస్ సతీష్, ఎంఎస్ఓ మురళీకృష్ణ, ఈఈ ఎం వెంకట్రావు, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, టీపీఆర్వో మానే కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

హరిత నగరాల్లో మొక్కలు నాటిన చైర్మన్

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం పురపాలక సంఘ పరిధిలో జగనన్న హరిత నగరాల్లో భాగంగా బోడసకురు నందు ఉన్న టిడ్కో ఇళ్ల చుట్టూ మొక్కలు నాటే కార్యక్రమం బుధవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్య నాగేంద్రమణి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగినది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ 2000 మొక్కలను, ట్రీ గార్డ్సును అందజేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, టౌన్ ప్రెసిడెంట్ సంసాని వెంకట చంద్రశేఖర్, వైస్ చైర్మన్ రుద్రరాజు వెంకటరాజు, వార్డు కౌన్సిలర్ మట్టపర్తి నాగేంద్ర, దొమ్మేటి రాము, కట్టోజు సన్నాయ్యదాసు, చిత్రపు రామకృష్ణ, కొల్లాటి దుర్గాబాయి, గువ్వల రాజేష్, నాయకులు దొంగ చిన్న, గోపి రాజి, యన్నాబత్తుల సాయి, కో ఆప్షన్ సభ్యులు మరియు డిఇఇ అప్పలరాజు, హౌసింగ్ ఏఇ జె సత్యనారాయణ, ఎస్‌బిఐ రీజినల్ మేనేజర్ ఎస్ గుణేశ్వరరావు, అమలాపురం మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ బి రమేష్, ఎస్‌వి మురళీకృష్ణ (హెచ్‌ఆర్) తదితరులు పాల్గొన్నారు.

పెంకుటిల్లు కూలి వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : వాడపల్లి ఎస్సీ కాలనీలో మంగళవారం రాత్రి పెంకుటిల్లు నడి కప్పు కూలి వ్యక్తి తలకు గాయలపాలయ్యాడు. ఎస్సీ కాలనీలో 40 సంవత్సరాలు కలిగిన సుమారు పది పెంకుటిళ్లు ఉండగా వర్షానికి తడిసి ఇంటి వాసాలు శిథిలావస్థలో ఉన్న పందిరి సుశీల ఇంటిపై కప్పు కూలి కుమారుడు పందిరి రాంబాబు నిద్రిస్తున్న సమయంలో తల మీద పడి గాయాలయ్యాయి. ఇబ్బందులలో ఉన్న తన కుటుంబానికి సహాయ సహకారాలు అందించాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రతిభా పరీక్షలలో దేవరపల్లి విద్యార్థుల సత్తా

విశాలాంధ్ర - దేవరపల్లి : మన సంస్కృతి నిర్వహించిన రాష్ట్రస్థాయి ప్రతిభా పరీక్షల్లో దేవరపల్లి స్కూల్ విద్యార్థులు సత్తా చాటినట్లు ప్రిన్సిపాల్ పి.పేరయ్య నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రతిభా పరీక్షల్లో పదో తరగతి విద్యార్థిని ముళ్ళపూడి జయ వర్ధిని జిల్లా ప్రథమ స్థానం, హిందీ ప్రతిభ పరీక్షలో ఆరో తరగతి విద్యార్థిని గ్యాలం సత్య నాగ సాహితి ద్వితీయ స్థానం సాధించారని తెలిపారు.హైదరాబాదులో జరిగిన అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో తెలంగాణ మొదటి స్పీకర్ మధుసూదనా చారి ఢిల్లీలో తెలంగా ప్రభుత్వం ప్రత్యేక ప్రతినిధి సముద్రాల వేణుగోపాలా చారి చేతుల మీదుగా జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జోనల్ ఇన్‌చార్జి ఎన్. సత్యనారాయణ, ప్రిన్సిపాల్ పేరయ్య నాయుడు సబీనా ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

చంద్రబాబుతో బండారు భేటీ

విశాలాంధ్ర - కొత్తపేట : మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుతో కొత్తపేట నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి బండారు సత్యానందరావు సమావేశమయ్యారు. నియోజకవర్గ పరిస్థితులను వివరించి, భవిష్యత్తు కార్యాచరణ చర్చించారు. కొత్తపేట నియోజకవర్గ గెలుపు దిశగా కృషి చేస్తానని తెలిపారు. పనితీరు బాగుందని మరింత ఉత్సాహంగా పనిచేయాలని చంద్రబాబు సూచించారు.

కమ్యూనిటీ భవనానికై కన్నబాబుకు వినతి పత్రం

విశాలాంధ్ర - కరప : కరప మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘానికి కమ్యూనిటీ హాలు కోసం ఎమ్మెల్యే కురసాల కన్నబాబుకి వినతిపత్రం అందించినట్లు సంఘం నాయకులు తెలిపారు. బుధవారం మండల నాయి బ్రాహ్మణులు కాకినాడలోని రూరల్ వైసీపీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి తమ సంఘం కార్యక్రమాలు జరుపుకొనుటకు స్థలం మంజూరు చేసి కమ్యూనిటీ హాలు నిర్మించి ఇప్పించవలసిందిగా వినతి పత్రంలో వారు కోరినట్టు తెలిపారు. దీనిపై కురసాల కన్నబాబు సానుకూలంగా స్పందించినట్లు సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం. విష్ణు చక్రం, కే మహేష్, పవన్ కుమార్, పి. నాగేశ్వరరావు, పి.దుర్గారావు, సిహెచ్ వెంకన్న బాబు, ఆర్. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

23వ డివిజన్‌లో గడగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - కాకినాడ సిటీ : ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి బుధవారం 23వ డివిజన్‌లో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహిం చారు. ఇంటింటికి వెళ్ళి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ మూడున్నరేళ్ళ ప్రభుత్వ పాలనలో అందించిన లబ్ధిని ప్రజలకు వివరించారు. కౌడ ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తికుమార్, మాజీ మేయర్ సుంకర శివప్రసన్నసాగర్, నగరపాలక సంస్థ కమిషనర్ కే.రమేష్‌తో పాటు పలువురు మాజీ కార్పొరేటర్లు, నాయకులు, అధికారులు ఆయన వెంట ఉన్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలోని ప్రజలు ఎమ్మెల్యే ద్వారంపూడి దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను అక్కడే ఉన్న అధికారులతో మాట్లాడి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారంపూడి విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ మీసాలఉదయ్ కుమార్, మాజీ కార్పొరేటర్లు మీసాల శ్రీదేవి,మీసాల దుర్గాప్రసాద్, నల్లబిల్లి సుజాత, సంగాని నందం, కామాడి సీత, మాజీ డిప్యూటీ మేయర్ పసుపులేటి వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వాన్ని దీవించండి

విశాలాంధ్ర - తాళ్ళపూడి : పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న జగన్ మోహనరెడ్డి ప్రభుత్వాన్ని మరో సారి దీవించాలని రాష్ట్ర ముఖ్య మంత్రి డాక్టర్ తానేటి వనిత పేర్కొన్నారు. గడప గడప కి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వేగేశ్వరపురం గ్రామానికి విచ్చేసిన మంత్రి కి సర్పంచ్ కొమ్మిరెడ్డి పరసరామారావు ఆధ్వర్యంలో మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం మండల వైకాపా నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, జెడ్పి వైస్ చైర్మన్ పోసిన శ్రీ లేఖ, ఏ.ఎం.సి వల్లభశెట్టి శ్రీనివాస్, వైకాపా మహిళ నాయకురాలు దమయంతి, ప్రచార కార్యదర్శి నామా ప్రకాశం, శీర్ల బ్రహ్మానందం, కొవ్వూరు, చాగల్లు మండలం నాయకులు తాళ్లపూడి మండల అధికారులు పాల్గొన్నారు.

తాళ్ళపూడిలో భారీ అన్నదానం

విశాలాంధ్ర - తాళ్ళపూడి : మండల కేంద్రమైన తాళ్లపూడి పుష్కర్ ఘాట్ రోడ్డులో వేంచేసి ఉన్న పార్వతి పరమేశ్వర స్వామి, రమా సత్యనారాయణ స్వామి, ఆలయాల ప్రాంగణం లో కార్తీక మాసం సందర్భంగా బ్రహ్మాండమైన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా కార్తీకమాసంలో పలు పూజా కార్యక్రమాలు, మాసాంతరంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించటం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలోనే బుధవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 3000 మందికి పైగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచారక్ పరన రాధాకృష్ణ కార్తీకమాసం సందర్భంగా ఇక్కడ పలు ప్రవచనాలు చేయడంతో పాటు ఈ అన్నదాన కార్యక్రమానికి కూడా ముందుండి, తన వంతు సేవ కార్యక్రమలు చేపట్టారు.

శివనామస్మరణలతో మారు మ్రోగిన ఉప్పలపాడు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద కార్తీక మాసశివరాత్రి సందర్భంగా ఆలయ పురోహితుడు చంద్రమౌళి సుబ్బారావు శర్మ ఆధ్వర్యంలో ఘనంగా స్వామివారికి పూజలు చేసి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద నుండి స్వామివారిని పల్లకిలో ఊరేగిస్తూ, భజనలు చేస్తూ, హర హర మహాదేవ శంభో శంకర అంటూ, మహిళలు జ్ఞాన జ్యోతులతో, కోలాటంతో గ్రామపురవీధులలో నగర సంకీర్తన చేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు శర్మ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడిపంటలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జోశ్యుల రాంబాబు, చింతా సుబ్రహ్మణ్య శర్మ, అడబాల భాస్కరరావు, తమటం నాగేంద్ర బాబు, అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - గోపాలపురం : ప్రజల సమస్యలు పరిష్కరించ దానికే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు తెలిపారు. బుధవారం స్థానిక గోపాల పురంలోని సచివాలయం-3 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షుడు పోతిరెడ్డి నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి బుక్ లెట్ అందించారు. సచివాలయ ఉద్యోగుల, వలంటీర్ల పనితీరు బాగుందా? అని ప్రజలను నుండి సమాచారం తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో ఆంక్షలు సడలించాలి

విశాలాంధ్ర - దేవరపల్లి : ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విషయంలో కఠిన ఆంక్షలు విధించి రైతులను గందరగోళ పరిస్థితులు కలిగిస్తున్నదని గోపాలపురం మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు విమర్శించారు. మండలంలోని దుద్దుకూరు సర్వీస్ రోడ్డు వద్ద రైతులు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా సంఘీభావం తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల పట్ల వివక్షత చూపుతోందని అన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూ ప్రభుత్వం ఎప్పుడు రైతులకు వ్యతిరేకంగానే ఉందని అన్నారు. ధాన్యం కొనుగోలులో తేమ శాతాన్ని ఆయుధంగా చేసుకుని రైతులను ఇబ్బందులు పెడుతుందని అన్నారు. వర్షాకాలం పంటలో తేమ ఉంటుందని ఇది గమనించాలని కోరారు. రైతుల వద్ద నుండి సకాలంలో ధాన్యం కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి రైతులకు అండగా ఉంటామని ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు నందిన శేషగిరిరావు, కే రవికుమార్, కాకర్ల హరిబాబు దెంగేటి శ్రీనివాస్ ముల్లపూడి పుల్లారావు ముళ్ళపూడి శ్రీనివాస్ కాకర్ల వెంకటేష్, నందిన కృష్ణ, నిమ్మగడ్డ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సత్య సాయి 97వ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కాజులూరు : భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 97వ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం మండలంలోని గొల్లపాలెం గ్రామంలో శ్రీ సత్య సాయి భజన మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు గంటా ధనరాజు ఆధ్వర్యంలో వేకువజాము నుండి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధనరాజు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా శ్రీ సత్యసాయి సేవా సంస్థలు అనేక దేశాలలో స్వచ్ఛంద సేవా సంస్థలు స్థాపించి అనేక రకాలైన సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఎంతో మందికి ఉన్నత విద్య, అత్యాధునిక వైద్య సేవలను అందిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ఆపదలో ఉన్న సాటి మనిషికి సహాయపడాలన్నారు. అనంతరం 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వృద్ధులు, అనాథలు, వికలాంగులకు 300 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గంగారావు, త్రిపుర శెట్టి వీరభద్రేశ్వరరావు, ఎల్ఐసి ప్రసాద్, అంగర చిన్న, దాసరి బాబులు, సలాది పుష్పవతి, తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులకు న్యాయం చేయండి

విశాలాంధ్ర- వి. ఆర్. పురం: అల్లూరి సీతారామరాజు జిల్లా వి ఆర్ పురం మండలం రామవరం పంచాయతీ రామవరం పాడు గ్రామాల ప్రాజెక్టు నిర్వాసితులు రెండు రోజులు నుండి చింతూరు ఐటీడీఏ లో రీలే నిరహార దీక్షలు చేపట్టిన ప్రజలకు సంఘీభావం తెలిపిన, మండలం తెలుగుదేశం పార్టీ జెడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి, కార్యదర్శి బురక కన్నారావు, నాయకులు బొర్రా నరేష్ కుమార్ నిర్వాసితులకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2009,2010 సంవత్సరం రామవరంలో ఇప్పుడున్న నివాసిత కుటుంబాలు ఉన్న భూమిని పోలవరం నోటిఫికేషన్ ఇచ్చి లక్ష 15 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వడం జరిగిందని, ఈ సంవత్సరం నాలుగు సార్లు వచ్చిన వరదలకు రామవరం పంచాయతీ రామవరం పాడు రామవరం గ్రామంలో ఇళ్లు మొత్తం మునిగిపోయాయని తెలిపారు. ఇలాంటి తప్పుడు లెక్కలు చూపి నిర్వాసితులకు అన్యాయం చేస్తే రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో మాజీ జెడ్పీటీసీ ముత్యాల రామా రావు, కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రహిమ్, భాగ్యలక్ష్మి, శ్రీరామ్ గిరి ఉపసర్పంచ్ దుర్గారావు, బీరక సూర్య ప్రకాష్ రావు, బురక సారయ్య, పండ రత్తయ్య, రంగాచారి, బోధ బోయిన సురేష్, ముత్యాల పోసి బాబు, పెట్టా వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్‌గా అబ్దుల్ ఖాదర్

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వక్ఫ్‌బోర్డ్ చైర్మన్‌గా అమలాపురానికి చెందిన షేక్ అబ్దుల్ ఖాదర్ నియమితులయ్యారు. ఆయన అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా పని చేశారు. బుధవారం తాడేపల్లిలో వక్ఫ్ రాష్ట్ర చైర్మన్ ఖాదర్ బాషా చేతుల మీదుగా నియమక పత్రాన్ని అందుకున్నారు. తనకి ఈ పదవి రావడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి రుణపడి ఉంటానని అన్నారు. తన పేరుని సిఫారసు చేసిన రాష్ట్ర మంత్ర పినిపే విశ్వరూప్ చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, కోనసీమ జిల్లా ఎంపీకి, ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఖాదర్ మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమానికి వైసీపి పార్టీ అనేక సంక్షేమ కార్యక్రమాలను పట్టిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి పార్టీకి మైనార్టీల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఖాదర వెంటా వక్ఫ్ జిల్లా కార్యదర్శి జాఫర్ ఉన్నారు. ఈ వక్ఫ్ బోర్డులో పదిమంది వరకు డైరెక్టర్లు ఉంటారు. అమలాపురం పట్టణానికి ఎండి ఆలీషా, కర్రార్ హుస్సేన్, ఆశిక్ మున్నా, రబ్బానీ నలుగురికి సముచిత స్థానం కల్పించారు.

27న విజయవాడలో కాంట్రాక్టు లెక్చరర్స్ రాష్ట్ర సదస్సు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రస్తుతం ప్రభుత్వ కళాశాలల్లో గత 22 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్స్ 12 నెలల కాలానికి పూర్తి రెన్యువల్‌తో పాటుగా, తమ సర్వీస్ రెగ్యులరైజేషనే ఏకైక లక్ష్యంగా ఈ నెల 27న విజయవాడలో రాష్ట్ర స్థాయి సదస్సు ఏర్పాటు చేసినట్టు కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా అధ్యక్షుడు గొర్ల మాణిక్యం విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ రాష్ట్ర సదస్సుకి అన్ని ఉద్యోగసంఘాల నాయకులు, సామాజిక వేత్తలు, మేధావులు, అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీలకు చెందిన నేతలందరూ పెద్ద స్థాయిలో హాజరవ్వడమే కాకుండా జాతీయ, రాష్ట్ర నాయకులు కొప్పిశెట్టి సురేష్,రామచంద్రారెడ్డి, కురుమూర్తి, బిజె గాంధీ, శర్మ తదితరులతో పాటుగా పెద్ద ఎత్తున కాంట్రాక్టు లెక్చరర్స్ కూడా పాల్గొంటారని తెలిపారు. ప్రజా సంకల్ప యాత్ర ఇచ్చిన వాగ్దానం మేరకు కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ హామీని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చారన్నారు. అయితే అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు గడుస్తున్నా కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులర్ చేయడం జరిగిందన్నారు. అంతేగాకుండా ఒడిస్సా, పంజాబ్, రాజస్థాన్, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో కాంట్రాక్టు ఉద్యోగులని రెగ్యులర్ చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికలకు మరో ఏడాదిన్నర మాత్రమే సమయం ఉన్నందున త్వరితగతిని రెగ్యులరైజేషన్ ప్రక్రియ ప్రారంభించి పూర్తి చేయాలని సీఎం జగన్‌ని కోరారు. గత ప్రభుత్వాలు హామీ ఇచ్చి అన్యాయం చేశాయని వాపోయారు. ఈ ప్రభుత్వ హయాంలో ఖచ్చితంగా జరుగుతుందన్న నమ్మకంతో ఉన్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా నాయకులు పెనుమాల రామకృష్ణ, యు లక్ష్మణ్, మచ్చర్ల శ్రీనివాసరావు, పాలపర్తి కుమార్ రాజా, మురుకుర్తి సత్యనారాయణ, డి మోహన్, పి మంగతయారు తదితరులు పాల్గొన్నారు.

విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు

విశాలాంధ్ర - కరప : కరప నక్క సూర్యనారాయణ మూర్తి జడ్పీ హైస్కూల్ నందు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు విద్య వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు. లీలా మనోహర్ పేర్కొన్నారు. విద్యార్థినీ విద్యార్థులతో వైజ్ఞానిక ప్రదర్శనలను నిర్వహించి వారికి బహుమతులు ప్రదానం చేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు మనోహర్ పేర్కొన్నారు. ఈ బహుమతులను గ్రామ సర్పంచ్ ఎస్ ఆశాజ్యోతి, స్కూల్ చైర్మన్ శ్రీపాదం రమాదేవి, జాస్మిన్, మురళి బాబు, సుదర్శన్, కృష్ణవేణి, సుధాకర్ బాబు, రాజేశ్వరి, శ్రీరామచంద్రమూర్తి, సుబ్రహ్మణ్యం, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.